క్లుప్తంగా

వరద బాధితులకు విరాళం



విరాళాన్ని అందజేస్తున్న చంద్రమోహన్‌రెడ్డి, విద్యార్థులు

పుంగనూరు: విజయవాడ వరద బాధితులకు రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమి డైరెక్టర్ చంద్ర మోహన్‌రెడ్డి సీఎం సహాయనిధికి అంద జేశారు. పాఠశాల విద్యార్థులు, సిబ్బందితో కలసి సేకరించిన ఈ విరాళం సేకరించి జిల్లా కలెక్టర్‌కు అందజేసి, సీఎం సహాయనిధికి పం పాలని కోరారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఈఓ, నాగరాజు

వి.కోట: మండలంలోని షికారీ కాలనీలో మంగళ వారం ఒక గర్భవతి మృతి చెందింది. విషయం తెలుసుకున్న వి.కోట మేజర్ పంచాయితీ సర్పం చ్ పిఎస్ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శివశంకర్ , వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎన్ నాగరాజు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అం త్యక్రియల నిమిత్తం రూ.5వేలను అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ, పంచాయతీలో ఎవరైనా అభాగ్యుల కుటుంబాలకు చెందిన వారు మృతి చెందితే వారికి ఆర్థిక సాయం చేస్తున్నట్టు చెప్పారు.

ఆలయ భూములను కాపాడండి



సమావేశంలో ఎమ్మెల్యే అమర్‌నాథరెడ్డి

గంగవరం: పలమనేరు నియోజకవర్గంలో అన్యాక్రాంతమైన దేవదాయశాఖ ఆధీనంలోని భూములను కాపాడాలని ఎమ్మెల్యే అమర్‌నా థరెడ్డి ఎండోమెంట్ అధికారులను ఆదేశిం చారు. మంగళవారం తన కార్యాలయంలో గ్రూప్ టెంపుల్స్ ఈఓ కమలాకర్, సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ భూములు అన్యాక్రాంతమై నట్టు తన దృష్టికి వచ్చిందని, ఆ భూములను గుర్తించి పరిరక్షించాల్సిన బాధ్యత అధికారు లపై ఉందన్నారు. ఆలయ ఆస్తుల రూపేణా లభిస్తున్న ఆదాయాలతో ఆలయాల అభివృ ద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని ఆయన సూచించారు. స్థానిక శివాలయంలో రూ. 1.20 కోట్లతో నిర్మిం చనున్న గాలిగోపురం, కోనేరు తదితర పనులకు సంబంధించిన నమూనాలను ఎమ్మెల్యే పరిశీలించారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు



బహుమతులు అందుకున్న చిన్నారులు

గంగవరం: పట్టణ సమీపంలోని సాయిగార్డెన్ సిటీలో స్థానికులు ఏర్పాటు చేసిన వినాయక స్వామి మండపం ఎదుట మంగళవారం చిన్నా రులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు ఆకట్టు కున్నాయి. వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా ఇక్కడ రోజుకో కార్యక్రమం నిర్వహి స్తున్నారు. భక్తి పాటలు, ప్రవచనాలు, పద్య పఠనాలతో సంప్రదాయబద్ధంగా వీటిని నిర్వ హిస్తున్నారు. నిర్వాహకులు గుణశేఖర్, ఆనం దబాబు, శ్రీనివాసులురెడ్డి, దేవకుమార్, డాక్టర్ మాధవి, తులసినాధంనాయుడు తదిత రులు చిన్నారులకు బహుమతులు అందజే శారు.

మల్చింగ్ వైపు.. రైతన్నల చూపు!



చెన్నుపల్లె వద్ద రైతు పొలంలో ఏర్పాటు చేసిన మల్చింగ్

- ఎకరా నీటితో మూడు ఎకరాల్లో పంట సాగు
- ఒకే పంట ఖర్చుతో రెండు పంటలు
- కూలీల ఖర్చు ఆదా
- చీడపీడల సమస్య తగ్గుదల
- కలుపు బెడదే ఉండదు

పలమనేరు: జిల్లాలోని పడమటి మండలాల రైతులు నూతన వ్యవసాయ విధానాలతో పంటలు సాగు చేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు. సాం ప్రదాయ పద్ధతుల నుంచి మల్చింగ్ వైపు మరలి, ఏక కాలంలో పలు పంటలు సాగు చేసి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందుతున్నారు. ఇన్నాళ్లూ కర్ణాటక రాష్ట్రానికే పరిమితమైన ఈ విధానం ఇప్పుడు జిల్లాలోనూ ఊపందుకుంది. వ్యవసాయంలో పెట్టుబడులను తగ్గించుకుని అధిక ఉత్పత్తులను రైతులు సాధిస్తున్నారు. అలాగే మల్చింగ్ గురించి ఉద్యానశాఖ రైతులకు అవగాహన కల్పిస్తోంది. అలాగే హెక్టారుకు 50శాతం సబ్సిడీ సైతం మల్చింగ్‌కు ఇస్తోంది.

మల్చింగ్ అంటే..?

మొక్క చుట్టూ ఉన్న ప్రాంతాన్ని కప్పి ఉంచడాన్ని మల్చింగ్ అంటారు. గతంలో వరిపొట్టు, రంపపు పొట్టు, చెరకు పిప్పి, ఎండిన ఆకులు, వరిగడ్డి, కొబ్బరి పీచులతో కప్పి పెట్టేవారు. ఇప్పుడు వీటి స్థానంలో పలు రకాల మైక్రాన్ కలిగిన ప్లాస్టిక్‌లు అందుబాటులో కొచ్చాయి.

మల్చింగ్ ఇలా చేయాలి

దాదాపు అన్ని రకాల కూరగాయలు, పూల పంట లను మల్చింగ్ విధానంలో సాగు చేయవచ్చు. ఐతే 50 మైక్రాన్ల కంటే తక్కువగల ప్లాస్టిక్‌ను కూరగాయ పంటలైన టమాట, బీన్సు, వంగ, క్యాప్సికం తది తర పంటలతో పాటు పూల సాగుకు వంద మైక్రాన్ల వరకు వేసుకోవచ్చు. అరటి, బొప్పాయి తది తరాలకు వందకంటే ఎక్కువ మైక్రాన్ల ఉపయోగిం చుకోవచ్చు. దుక్కి దున్నాక బోదెలు సిద్ధం చేసుకుని ప్లాస్టిక్ పేపర్‌ను బోదెలపై ఉంచుతూ చుట్టూ మట్టిని కప్పుకోవాలి. ఆపై కావాల్సిన చోట రంధ్రాలు చేసి అందులో విత్తనాలు, లేదా మొల కను విత్తుకోవచ్చు.

మల్చింగ్‌తో లాభాలెన్నో!

- ఎకరా పంటకు సాగు అయ్యే నీటితోనే మూడు ఎకరాలు సాగు చేయవచ్చు. సాధ్యమైనంత వరకు కలుపును నివారిం చుకోవచ్చు.
- కూలీల ఖర్చులు తగ్గుతాయి. తెగుళ్లు, చీడ పీడల సమస్యలు తక్కువగా ఉంటాయి.
- వారానికోసారి నీటి తడులు ఇవ్వవచ్చు .30 శాతం పంట దిగుబడి పెరుగుతుంది.
- పంటకాలాన్ని 40 శాతం పొడిగించుకో వచ్చు.
- కవర్‌పై పడే ఉష్ణోగ్రత వల్ల రసం పీల్చే పురుగులు బెడద తగ్గుతుంది. భూమిలో తేమ చాలా కాలం ఉంటుంది. తొలిపంటే కాకుండా అదే భూమిలో రెండో పంటను సాగుచేసే అవకాశం ఉంటుంది.
- పంటకు పిచికారీలు సగానికి పైగా తగ్గు తాయి.
- కూలీలు, పిచికారీ, సస్యరక్షణ ఖర్చులు తగ్గడంతో ఎకరాకు రూ.20 వేల ఆదాతో పాటు పంట ఉత్పత్తి పెరుగుతుంది.



వీ.కోట మండలంలో మల్చింగ్ విధానంలో సాగు చేసిన టమాట పంట

వరద విలయానికి చంద్రబాబే బాధ్యుడు

- తన నివాసాన్ని కాపాడుకునేందుకు నీటి మళ్లింపు
- వాతావరణ శాఖ హెచ్చరికలు బేఖాతర్
- ఫలితంగా విజయవాడ అతలాకుతలం
- బాధితులను ఆదుకోవడంలో చేతులెత్తేసిన ప్రభుత్వం
- ఎమ్మెల్సీ భరత్ విమర్శ



భరత్

కుప్పం: విజయవాడ వరద విలయానికి ముమ్మాటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే కారణమని, తన నివాసం వరద ముంపునకు గురి కాకుండా ఉండేందుకు బుడమేరు నీటిని మళ్లించ డంతో విజయవాడ వరదకు గురై అతలాకుతల మైందని ఎమ్మెల్సీ భరత్ విమర్శించారు. అంతే కాకుండా బాబు చేతకానితనం వల్లే పలువురు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించినా పెడ చెవిన పెట్టడంతో విజయవాడ చరిత్రలో ఎన్నడూ జరగని ఘోరవిపత్తుకు దారి తీసిందని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా వరద ధాటికి ప్రాణాలు కోల్పోయిన, సర్వం కోల్పోయిన కుటుంబాలను, బాధి తులను ఆదుకోవడం లో కూటమి ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆరో పించారు. బుడమేరు విషయంలో కుట్రలు చేసి జగన్‌మోహన్ రెడ్డిపై నిందలు మోపడం దారుణమన్నారు. చంద్ర బాబు కేవలం ప్రచార ఆర్భాటాల కోసం అర్ధరా త్రుల్లో పర్యటిస్తూ జనానికి ఇబ్బందులు పెట్టడం మినహా ఆయన చేసింది ఏమి లేదని పెదవి విరి చారు. బోట్ల యజమానులు వరదల్లో చిక్కుకున్న వారి నుంచి భారీ ఎత్తున డబ్బులు వసూలు చేసినా అధికారులు, నాయకులకు కనబడలేదన్నారు. వైఎ స్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి విప త్తులు వచ్చినప్పుడు, కరోనా సమయంలో అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సేవలందించిన తీరును దేశం సైతం మెచ్చుకుందని గుర్తుచేశారు. ఇకనైనా చిత్తశుద్ధితో వరద బాధితులను ఆదుకో వాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

రొంపిచెర్ల: పులిచెర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ నాగశైలజ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పులిచెర్ల మండలంలో ఆర్.కుమ్మరపల్లె, చెన్నుపాటివారిప ల్లెలో మినీ అంగన్‌వాడీ కార్యకర్త, కావేటిగారిపల్లెలో హెల్పర్, రొంపిచెర్ల మండలంలోని బోడిపాటివారి పల్లెలో హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 10వ తరగతి ఉతీర్ణత సాధించి 21–35 ఏళ్ల వయస్కులు అర్హులన్నారు. ఈ నెల 21వ తేదీ లోపు కార్యాల యంలో దరఖాస్తులు అందజేయాలని, అభ్యర్థులు స్థానికులై ఉండాలన్నారు. ఇతర వివరాల

పలమనేరులో..

పలమనేరు: పలమనేరు ఐసీడీఎస్ పరిధిలోని గంగ వరం, బందార్లపల్లె అంగన్‌వాడీ కేంద్రాల్లో హెల్పర్ పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సీడీపీఓ ఇందిరా ప్రియదర్శిని మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. అభ్యర్థులు స్థానికులై ఉం డాలని, పదోతరగతి పాసై 21 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులని తెలియజేశారు. ఇతర వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

పుంగనూరు, సోమల మండలాల్లో..

పుంగనూరు: పుంగనూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి లో మినీ అంగన్‌వాడీ కార్యకర్త, అంగన్‌వాడీ సహా యకురాలు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ రాజేశ్వరి మంగళవారం ఒక ప్రకటనలో కో రారు. మండలంలోని రాంనగర్, ఆరడిగుంట, సోమల మండలంలోని ఫిరంగులగుట్ట, ముంద్రివా రిపల్లెలో పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈనెల 12 నుంచి 21వ తేదీ సాయంత్రంలోపు దరఖాస్తులు తమ కార్యాలయంలో అందజేయాలన్నారు. వివరా లకు తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

వీ.కోట మండలంలో..

వి.కోట: మండలంలోని గాండ్లపల్లె, పాపేపల్లె అంగ న్‌వాడీ కేంద్రాల్లో సహాయకురాల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ మాధవిలత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానికులై ఉండాలని, పదవ తరగతి పాసైన 21 నుంచి 35 ఏళ్లలోపు మహిళలు అర్హులని తెలియజేశారు.

గుడుపల్లె మండలంలో..

కుప్పం రూరల్: గుడుపల్లె మండం జాతికర్తనప ల్లెలో అంగన్‌వాడీ హెల్పర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీఓ కృష్ణ వేణి ఒక ప్రకటనతో తెలిపారు. 10వ తరగతి ఉత్తీ ర్ణురాలై, స్థానికంగా నివాసం ఉంటున్న బీసీ-ఏ కేటగిరి మహిళలు అర్హులని చెప్పారు. ఈ నెల21వ తేదీ లోపు దరఖాస్తులు ఇవ్వాలన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయం పని వేళల్లో సంప్రదించా లన్నారు.

పలమనేరు పాలిటెక్నిక్ కళాశాలలో కొత్త కోర్సులు

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ అవకాశాలున్న యాడ్ ఆన్ కోర్సులను ప్రవేశపెట్టినట్టు కళాశాల ప్రిన్సిపల్ మహమూద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిప్లమో సెకండ్, థర్డ్ ఇయర్ చదువు తున్న విద్యార్థులు, పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారు దీనిలో చేరడానికి అర్హులని తెలిపారు. ఇక్కడి కళాశాలలో ఎలక్ట్రికల్ సీఏడీ, రివిట్ ఆర్కిటెక్చర్, ఐవోటీ కోర్సులున్నాయని, ఈ కోర్సు కాలం 90 గంటలు మాత్రమేనని, కోర్సులో చేరేవారు రూ.1500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 18లోపు డాక్టర్ స్రవంతి సెల్ : 8790208750 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

సమస్యల్ని సవాలుగా ఎదుర్కోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ ఉదయ్ కిరణ్

రొంపిచెర్ల: సమస్యలను విద్యార్థులు ఒక సవాలుగా స్వీకరించి వాటిని ఎదుర్కోవాలి తప్పితే భయపడి ఆత్మహత్యలకు పాల్పడటం ఎంతమా త్రమూ సరికాదని సైక్రి యాటిస్ట్ డాక్టర్ ఉదయ్ కిరణ్ అన్నారు. మంగళ వారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో రొంపిచెర్ల బాలుర, బాలికల, కేజీబీవీ , ఉర్దూ ఉన్నత పాఠ శాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సందర్భంగా సమస్యలు తలెత్తుతాయని, అంతమాత్రానే కుంగి పోరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటికి ఎదురొడ్డి, తట్టుకుని, నిలబడేలా టీచర్లు వారిని కార్యోన్ముఖులు చేస్తూ ఉండాల న్నారు. మార్కులే జీవితం కాదని, మార్కులు సరిగా రాలేదనో, ఫెయిల్ అయ్యామనో..అదో పెద్ద సమస్యగా భావించి విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడటం ఎంతమాత్రమూ సరికాదని, ఈ జాఢ్యం ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎక్కువగా ఉం టోందని, శారీరక, మానసికోల్లాసం అనేది లేకుం డా చదువుల పేరిట రాచిరంపాన పెట్టడం సరికాద న్నారు. విద్యార్థులు ఒక లక్ష్యం నిర్దేశించుకుని దాని మీదే ఫోకస్ పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎం ఈవో శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు లోకనాధరెడ్డి, లక్ష్మీదేవి, సుజాత, ఉపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి, శ్రీవాణి, నసిమా,ఆషిఫా తది తరులు పాల్గొన్నారు.

● కరెన్సీ వినాయకుడు



పలమనేరు మున్సిపాలిటీ బోయవీధిలో ఏర్పాటు చేసిన బొజ్జగణపయ్యని 4వ రోజు మంగళవారం రూ. 2.70లక్షల కరెన్సీ నోట్లతో విశేషంగా అలంకరించారు. భక్తు లను కరెన్సీ వినాయకుడు విశేషంగా ఆకట్టుకున్నాడు.

- గంగవరం

విశాఖ ఉక్కు.. ఆంధ్రులహక్కు



రాస్తారోకో చేస్తున్న కమ్యూనిస్టు నాయకులు

చిత్తూరు కార్పొరేషన్: విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ ఆపాలని ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం చిత్తూ రులో జ్యోతిరావ్‌పూలే విగ్రహం వద్ద రాస్తారోకో చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను దొడ్డిదారిన ప్రైవే టీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు నాయకులు నాగరాజన్, గిరిధర్ గుప్త, సురేంద్రన్, గంగారాజు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మునిరత్నం నాయుడు ,ఏఐటీ యూసీ నాయకులు రఘు, మురళి , సంతోష్, సీఐటీయూ నాయకులు రమాదేవి, చిట్టెమ్మ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి విజయ గౌరి, నగర అధ్యక్షురాలు కుమారి , మహిళా నాయకులు కవిత , కోమల తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



మృతి చెందిన నూరున్నిసా

పుంగనూరు : తల్లీకొడుకులు ద్విచక్రవాహనం స్పీడ్ బ్రేకర్‌పై ఎక్కి దిగే సమ యంలో కుదుపునకు కిందపడి తల్లి అక్కడే పడి మృతి చెందిన సం ఘటన మంగళవారం పట్టణ సమీపంలోని ఉయ్యా లవాడ సర్కిల్‌లో జరిగింది. అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం చెంబకూరు గ్రామానికి చెందిన నూరున్నిసా(40) తన కొడుకు బావా జాన్‌తో కలసి సోమవారం పలమనేరుకు వెళ్లారు. ఉదయం పలమనేరు నుంచి చెంబకూరు వెళ్లేం దుకు ద్విచక్రవాహనంలో బయలుదేరారు. మార్గం మధ్యలో ఉయ్యలవాడ సర్కిల్ వద్ద ఉన్న స్పీడ్ బ్రేక ర్‌పై ద్విచక్రవాహనం ఎక్కి దిగే సమయంలో కుదు పునకు ఆమె కిందపడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారమందుకున్న ఎస్‌ఐ లోకేష్ సం ఘటన స్థలాన్ని సందర్శించి, శవాన్ని పోస్టుమార్టా నికి తరలించి, కేసు నమోదు చేశారు.

ప్రజా సమస్యలే అజెండా

గుడుపల్లె: ప్రజా సమస్యలే అజెండా భావించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ వర లక్ష్మి కోరారు. మంగళవారం స్థానిక శ్రీశక్తి భవనం లో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. అధ్యక్షత వహించి ఎంపీపీ మాట్లాడారు. ప్రజలకు ఉపయోగపడే పనులకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యం, నీటి సమ స్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గుండ్లసారం సర్పంచ్ మాట్లాడుతూ, నక్కనపల్లె గ్రామ కంఠం భూములు, చెరువులు ఆక్రమణల పాలయ్యాయని, పంచాయతీ అనుమతులు లేకుం డా లేఔట్లు వేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్నార న్నారు. వంక పోరంబోకులను సైతం లేఔట్ వేసి సొమ్ము చేసుకుంటున్నారని, ఇంతగా ఆక్రమణలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. కొడతనపల్లెలో నీటి సమస్య తీవ్రం గా ఉన్నా అధికారులు పరిష్కరించడం లేదని సర్పంచ్ వెంకటేష్ మండిపడ్డారు. సమావేశంలో ఎంపీడీఓ తాజ్‌మస్రూర్ మాట్లాడారు. వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, తహసీల్దార్ సీతారాం, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికా రులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



సీజ్ చేసిన వాహనం

గంగవరం: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గంగవరం పోలీ సులు మంగళవారం స్వాధీనం చేసుకుని, వాహ నాన్ని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. చిత్తూరు నుంచి బెంగళూరుకు మహీంద్రా పికప్ వాహనంలో ఖాళీ టమాట క్రేట్ల మధ్యలో రేషన్ బియ్యం బస్తాలు వేసుకుని అక్ర మంగా తరలిస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమంగా రవాణా జరుగుతున్నట్టు పోలీసులకు సమాచారం అందడంతో చిన్నూరు హైవే వద్ద వాహనాన్ని అడ్డుకుని, తనిఖీ చేయగా 50 బస్తాల రేషన్ బియ్యం ఉండగా గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకుని, స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ జిలానీని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

పంటలపై గజ దాడులు

పెద్దపంజాణి: మండలంలో ఆకులవారిపల్లి సమీ పంలోని పంటలను సోమవారం రాత్రి ఏనుగులు ధ్వంసం చేశాయి. వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి తదిత రులు సాగు చేసిన వరి పంటను తొక్కి నాశనం చేశాయి. అదే గ్రామానికి చెందిన ఈశ్వర్‌రెడ్డి, కృష్ణా రెడ్డికి చెందిన టమాట పంట ధ్వంసం చేశాయి. రమణారెడ్డి మామిడి చెట్లను విరిచేశాయి. మంగళ వారం ఉదయం పొలాల వద్దకు వెళ్లిన రైతులు పం టనష్టాన్ని చూసి తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ



ఏనుగులు ధ్వంసం చేసిన వరి పొలం

దాడుల్లో సుమారు రూ.50 వేల మేరకు పంట నష్టం జరిగినట్లు అంచనా.

నేడు ఎంపీ జన్మదిన వేడుకలు, అన్నదానం

పుంగనూరు/సదుం: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెం కటమిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం పుం గనూరు, సదుంలో నిర్వహించనున్నట్టు సీమ జిల్లాల మైనారిటీ సెల్ కన్వీనర్ ఫక్రుద్దీన్ షరీఫ్, సదుం వైఎ స్సార్ సీపీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, వైస్ ఎంపీపీ ధనుంజయ రెడ్డి, ప్రకాష్ రెడ్డి తెలిపారు. కేక్ కట్ చేయ డంతోపాటు పెద్ద ఎత్తున అన్నదానం చేయనున్నట్టు తెలిపారు. పార్టీ నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీ సీలు, మున్సిపల్ చైర్మన్ , కౌన్సిలర్లు, కో–ఆప్షన్ మెం బర్లు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

చేపల మార్కెట్‌కు స్థలం కేటాయించరూ!

పుంగనూరు: పట్టణంలో చేపల మార్కెట్ ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని కోరుతూ మం గళవారం శ్రీవేంకటేశ్వర మత్స్యకార సంఘం అధ్య క్షుడు కృష్ణమూర్తి తహసీల్దార్‌కు వినతిపత్రం అంద జేశారు. ఆయన మాట్లాడుతూ, చేపల మార్కెట్‌కు స్థలం లేకపోవడంతో రోడ్డుపైనే ఇబ్బందులు నడుమ వ్యాపారం చేయాల్సి వస్తోందని నివేదిం చారు. స్థలం కేటాయించి, భవనం నిర్మిస్తే ఒకే ప్రాంతంలో చేపలు విక్రయించేందుకు వీలుంటుం దని తెలియజేశారు. కార్యక్రమంలో మత్స్యకారులు కామేశ్వరరావు, దొరస్వామి, రఘుబాబు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదులే పడక గది..!

- వసతులు లేమితో విద్యార్థులకు కష్టాలు
- గురుకుల పాఠశాలలో తిష్ట వేసిన సమస్యలు



తరగతి గదులలో నిద్రిస్తున్న విద్యార్థులు

సదుం: మండలంలోని మహాత్మా జ్యోతీబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో సౌకర్యాల లేమితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ఇటీవలే జూనియర్ కళాశాలను ప్రారంభించారు. పాఠశాలలో 480 మంది, జూనియర్ కళాశాలలో 111 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాల మాత్రం ఉన్నప్పుడు విద్యార్థులకు వసతి సౌక ర్యాలు సరిపోయేవి. జూనియర్ కళాశాల ప్రారం భించడంతో డార్మెటరీ గదులే లేక తరగతి గదు లలోనే నిద్రిస్తున్నారు. బాత్రూమ్, టాయిలెట్ గదుల కొరత వేధిస్తోంది. వంటగది, డైనింగ్ హాల్ సామర్థ్యం సరిపోకపోవడంతో తిప్పలు తప్పడం లేదు. వసతుల కోసం 40 డార్మెటరీ గదులు, 30 మరుగుదొడ్లు, 30 బాత్‌రూంలు, కిచెన్, డైనింగ్ హాల్ అదనంగా నిర్మించాల్సిన అవసరం ఉంది. ఇకడ ఆహ్లాదకర వాతావరణంలో ఉన్న పాఠశాలలో ప్రతి ఏటా పదవ తరగతిలో వందశాతం ఫలితా లను సాధిస్తున్నారు. క్రీడలలోను ప్రతిభ చాటి పత కాలను సాధిస్తున్నారు. ఈ పాఠశాలలో సీటు కోసం పోటీ తీవ్రంగా ఉంది. ఉన్నతాధికారులు ఇక్కడి సమస్యలపై దృష్టి సారించి వసతుల కల్పనకు కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

గ్రూపు సభ్యుల ఆమోదం లేకనే సంఘమిత్ర ఎంపికా..?

- ఏకపక్షంగా వ్యవహరించిన వెలుగు సీసీ
- సభ్యురాళ్లు నిలదీయడంతో సమావేశం నుంచి నిష్క్రమణ



సంఘమిత్ర ఎన్నిక గురించి మహిళలతో వాదిస్తున్న సీసీ

గంగవరం: స్వయం సహాయక సంఘాల గ్రూపు సభ్యుల ఆమోదం మేరకే సంఘమిత్రను ఎన్నుకో వాలి. అది సభ్యులకు ప్రభుత్వం కల్పించిన హక్కు. అయితే ఇదేమీ లేకుండా వెలుగు సీసీ కొం డారెడ్డి తనకు తోచిన మహిళను సంఘమిత్రగా ఎంపిక చేసి ఏకపక్షంగా వ్యవహరించాడు. దీంతో సభ్యులందరూ నిలదీయడంతో సమావేశం నుంచి సీసీ పరారయ్యాడు.

మంగళవారం ఈ సంఘటన కలకటూరులో చోటుచేసుకుంది. వివరాలు..కలగటూరులో మొత్తం 28 గ్రూపులకు సంఘమిత్రగా గ్రామస్తులు రాలు రేవతి పని చేసేది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆమెను కుట్ర పూరితంగా విధుల నుంచి తొలగించారు. ఈ నేప థ్యంలో కొత్త సంఘమిత్రను ఎన్నుకునేందుకు గ్రామంలో గ్రూపు సభ్యులతో వెలుగు సీసీ సమా వేశం నిర్వహించారు. అంతకు ముందు సీసీ తానే ఏకపక్షంగా సంఘమిత్రను నిర్ణయించి ఆ విష యాన్ని మహిళా సభ్యులకు తెలిపాడు. అయితే దీనిని వారంతా విభేదించారు. గతంలో పని చేసిన సంఘమిత్రనే తమకు ఉండాలని సీసీతో వాదిం చారు. దీనిపై సీసీ ఓవరాక్షన్ చేశాడు. తాను నిర్ణ యించిన మహిళే సంఘమిత్రగా కొనసాగుతుందని వారిని నయానో భయానో ఒప్పించేందుకు యతి ్నంచాడు. అయితే మహిళలు దీనిని తీవ్రంగా నిర సించడంతో ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేశాడు. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక సమావేశం నుంచి సీసీ అర్ధాంతరంగా వెళ్లిపోయాడు.